GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

T MEDIA

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 316 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 07-07-2024 | పేజీలు : 3

ప్రభుత్వ సలహాదారుగా కేకే నియామకం..

కేబినెట్ హోదా

టీ మీడియా,జులై 6,హైదరాబాద్ : కే. కేశవరావును రాష్ట్ర సలహాదారుగా నియమిస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ ఎఫైర్స్‌కు ఆయన సలహాదారుడిగా వ్యవహరిస్తారని.. ఆయనకు కేబినెట్ హోదా కల్పిస్తున్నట్లు జీవోలో పేర్కొన్నారు. కాగా ఇటీవల బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు కేకే. కేకే తన రాజ్యసభ సభ్యత్వానికి గురువారం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్కడ్‌ను కలిసి స్వయంగా రాజీనామా లేఖ అందించారు. ఒకపార్టీ నుంచి పదవి పొంది మరో పార్టీలో చేరినప్పుడు రాజీనామా చేయడం నైతిక బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అందుకే రాజీనామా చేసినట్టు కేకే వివరించారు.

ముగిసిన ముఖ్యమంత్రుల సమావేశం

- సమస్యల పరిష్కారానికి రోడ్ మ్యాప్.
- రెండు కమిటీలు వేయాలని నిర్ణయం
- చంద్రబాబుకు రేవంత్ స్పెషల్ గిఫ్ట్

టీ మీడియా,జులై 6,హైదరాబాద్: లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. పదేళ్లుగా పరిష్కారం కాని విభజన హామీలు, ఆస్తుల పంపకానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రజా భవన్‌లో సమవేశమైన తెలుగు రాష్ట్రాల సీఎంలు రెండు గంటలపాటు చర్చలు జరిపారు. మరోసారి భేటీ కావాలని ఇద్దరు నేతలు నిర్ణయించారు. విభజన సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకునేందుకు వీలుగా రెండు రాష్ట్రాల ఉన్నతాధికారులతో ఓ కమిటీని వేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.ప్రధానంగా భద్రాచలం నుండి ఏపీలో కలిపిన ఏడు మండలాల్లోని 5 గ్రామాలను తమకు తిరిగి ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ విషయంలో చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. భద్రాచలం పట్టణానికి అనుకుని ఉన్న ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, గుండాల, పురుషోత్తపట్నం పంచాయతీలను..తిరిగి తెలంగాణలో కలపాలన్న డిమాండ్ ఎప్పటి నుండో వినిపిస్తుంది. ఈ గ్రామాల విలీనంతో భద్రాచలం పట్టణ అభివృద్ధికి అవకాశం ఉంటుందని చెబుతోంది. అయితే ఓ రాష్ట్రంలోని గ్రామాలను వేరే రాష్ట్రంలో కలపాలంటే.. కేంద్ర అనుమతి తప్పనిసరి. కేంద్ర హోంశాఖకు లేఖ రాయాలని సమావేశంలో నిర్ణయించారు.

ప్రజాభవన్ భేటీలో విభజన సమస్యల పరిష్కారానికి రోడ్ మ్యాప్ ఖరారు చేశారు ఇరువురు ముఖ్యమంత్రులు. రాష్ట్ర ప్రయోజనాలపై రాజీపడకుండా ఉమ్మడి అజెండాపై కలిసిపని చేయాలని రెండు రాష్ట్రాలు మొదటి నుంచి భావిస్తున్నాయి. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ఉమ్మడిగా ప్రయత్నించాలని, ఎగువ రాష్ట్రాలతో నీటి వాటాలపై కలిసి పోరాడేలా ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని నిర్ణయించారు.ఉమ్మడి ఏపీ విభజన జరిగి పదేళ్లు పూర్తైనా కూడా.. అనేక కీలకాంశాలు ఇంకాపెండింగ్‌లో ఉండిపోయాయి. అధికారుల స్థాయిలో కొన్నిసార్లు చర్చలు జరిగినా చాలా విషయాలు ఇంకా కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రుల భేటీ సందర్భంగా ఉమ్మడిగా తొమ్మిది ఎజెండా అంశాలను ఖరారు చేశారు. ఈ ఎజెండాలో రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం షెడ్యూలు 9, 10లో పేర్కొన్న సంస్థల ఆస్తుల పంపకాలు, విభజన చట్టంలో చేర్చని సంస్థల ఆస్తుల పంపకాలు, ఏపీ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశాలు, పెండింగ్ విద్యుత్తు బిల్లులు, విదేశీ రుణ సాయంతో నిర్మించిన ప్రాజెక్టుల ఆస్తులు-అప్పుల పంపకాలు, ఉమ్మడి సంస్థలకు చేసిన చెల్లింపులు, లేబర్ సెస్ పంపకాలు, ఉద్యోగుల విభజన అంశాలపై చర్చించారు.ముఖ్యమంత్రులో భేటీలో ఏపీ నుంచి సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు కందుల దుర్గేష్, సత్యప్రసాద్, బీసీ జనార్ధన్‌రెడ్డి పాల్గొనగా, తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతోపాటు ఇతర ఉన్నతాధికారులు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు.

చంద్రబాబుకు రేవంత్ స్పెషల్ గిఫ్ట్

రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులుక భేటీకి హైదరాబాద్‌లోని ప్రజా భవన్ వేదికైంది.శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రజాభవన్‌కు చేరుకున్న చంద్రబాబుకు..తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రులో భేటీలో ఏపీ నుంచి సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు కందుల దుర్గేష్, సత్యప్రసాద్, బీసీ జనార్ధన్‌రెడ్డి పాల్గొనగా..తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఏపీ,తెలంగాణ సీఎస్‌లతో పాటు ఇతర ఉన్నతాధికారులు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు.శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రజాభవన్‌కు చేరుకున్న చంద్రబాబుకు..తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రులో భేటీలో ఏపీ నుంచి సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు కందుల దుర్గేష్, సత్యప్రసాద్, బీసీ జనార్ధన్‌రెడ్డి పాల్గొనగా..తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఏపీ,తెలంగాణ సీఎస్‌లతో పాటు ఇతర ఉన్నతాధికారులు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు.అనంతరం చంద్రబాబును సన్మానించి..కాళోజీ రాసిన "నా గొడవ" పుస్తకాన్ని బహూకరించారు రేవంత్‌రెడ్డి. నిజాం కాలం నుంచి 1980ల వరకూ పాలన..ఏళ్లతరబడి సాగిన తెలంగాణ ప్రజాఉద్యమాలపై ఈ పుస్తకంలో ప్రస్తావించారు ప్రజాకవి కాళోజి. ఇక చంద్రబాబు..రేవంత్‌రెడ్డికి తిరుమల శ్రీవారి ప్రతిమతో పాటు శ్రీవారి ప్రసాదాన్ని అందించారు. ప్రజాభవన్ భేటీలో విభజన సమస్యల పరిష్కారానికి రోడ్ మ్యాప్ ఖరారు చేసే అవకాశం కనిపిస్తోంది.అనంతరం చంద్రబాబును సన్మానించి..కాళోజీ రాసిన "నా గొడవ" పుస్తకాన్ని బహూకరించారు రేవంత్‌రెడ్డి. నిజాం కాలం నుంచి 1980ల వరకూ పాలన..ఏళ్లతరబడి సాగిన తెలంగాణ ప్రజాఉద్యమాలపై ఈ పుస్తకంలో ప్రస్తావించారు ప్రజాకవి కాళోజి. ఇక చంద్రబాబు..రేవంత్‌రెడ్డికి తిరుమల శ్రీవారి ప్రతిమతో పాటు శ్రీవారి ప్రసాదాన్ని అందించారు.

గ్రామీణ నిరుద్యోగులపై దృష్టి పెట్టండి

- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి సీతక్క

టీ మీడియా,జులై 6,హైదరాబాద్ : గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అంశాన్ని చాలా సీరియస్ గా తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పంచాయతీ రాజ్ శాఖ అధికారులను కోరారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి శనివారం సచివాలయంలో బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ యువత ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు, వాళ్లను అలా వదిలేస్తే సమాజం ఇబ్బంది పడుతుందని వివరించారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకం అందుబాటులోకి రావడంతో వేలాదిమంది బీటెక్ పూర్తి చేసి, స్కిల్స్ లేక గ్రామాల్లోనే ఉండిపోతున్నారని, ఆర్థికంగా ఉన్నవారు, తోడ్పాటు అందిన వారు మాత్రం విదేశాల్లో స్థిరపడుతున్నారని వివరించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను హైదరాబాద్ కి పరిమితం చేయకుండా, మొదట పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోని ఉపాధి కల్పన, మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎంతమందికి శిక్షణ ఇచ్చారు, వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారు వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాదులోని సాఫ్ట్ వేర్ కంపెనీలతో అనుసంధానం చేసుకొని ఉపాధి కల్పించే అంశంపై పెట్టాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత ఉచితంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాబోయే వారం రోజుల్లోనే ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించబోతున్నట్టు తెలిపారు. పోటీ పరీక్షల కోచింగ్ కు నిపుణులైన వారితో ఉచితంగా గ్రామీణ యువతకు శిక్షణ ఇప్పించనున్నట్టు వివరించారు. నాలుగు నెలల్లోనే ఈ నాలెడ్ సెంటర్ల నిర్మాణాలు సైతం పూర్తి చేస్తామన్నారు.ఉపాధి హామీ పథకం కింద చెరువుల్లో పూ డికతీత పనులు చేపట్టారు, రైతులు ఉచితంగా ఆ పూడిక మట్టిని పొలాలకు తరలించుకున్నారు, అయినా అవి పక్కకు పెట్టి గత పది ఏళ్లలో మిషన్ భగీరథ పేరిట 25 వేల కోట్లు ఖర్చు చేయడంపై అధికారులను ఆరా తీశారు. ఉపాధి హామీలోని పూడికతీత పనులను విస్తృతంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు.ఆవాస గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలను సంతృప్త స్థాయిలో పూర్తి చేసేందుకు చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసుకొని పూర్తిస్థాయిలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టారు. వాటిని పరిశీలించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. కేంద్ర బడ్జెట్ చూసి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు నిధులు మలుచుకునే ప్రయత్నం చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. గత ఐదు సంవత్సరాల కాలంలో మ్యాచింగ్ గ్రాంట్స్ వినియోగించి కేంద్ర నిధులను సాధించుకునే అంశంలో పూర్తిగా నిర్లక్ష్యం చెప్పారు. ఈసారి ఆ పొరపాటు జరగవద్దని తెలిపారు. స్వీపర్ల వేతనాలు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన వివరాలు వెంటనే పంపాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం పనితీరుపై ఈనెల 15వ తేదీ వరకు నివేదిక ఇవ్వాలని కోరారు. ఆ నివేదికను అందరు ఎమ్మెల్యేలకు అందజేసి ఇంటింటికి నీరు అందుతున్న విషయాన్ని నిర్ధారించుకోవాలని తెలిపారు.మిషన్ భగీరథ పథకం ద్వారా ఆదాయం సాధించి అప్పు చెల్లిస్తామని 30 వేల కోట్లు రుణం తీసుకొచ్చారు, కానీ ఆదాయం సాధించడం, అప్పు చెల్లించడంలో కార్పొరేషన్ పూర్తిగా విఫలమైందని డిప్యూటీ సీఎం అన్నారు. కార్పొరేషన్ విఫలం కావడం మూలంగా ప్రభుత్వమే ఆ అప్పులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అసలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీటిని ఎంత శాతం మేరకు వినియోగిస్తున్నారు అనే అంశాన్ని సర్వేలో చేర్చాలని ఆదేశించారు. 60 శాతం మంది మాత్రమే మిషన్ భగీరథ నీటిని వినియోగిస్తున్నారని అధికారులు తెలిపారు. 30 వేల కోట్లు ఖర్చు చేసి పూర్తిస్థాయిలో ఈ పథకాన్ని వినియోగించుకోకపోతే అర్థం లేదని డిప్యూటీ సీఎం అన్నారు. మిషన్ భగీరథ నీటి నాణ్యత, ఆరోగ్యం తదితర అంశాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి చైతన్యం చేయాలని అధికారులను కోరారు. మిషన్ భగీరథ నీటిని వినియోగించుకునే అంశం గ్రామ సభల్లో ఒక ఎజెండాగా చేర్చాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తనియా, ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి హరిత, పంచాయతీరాజ్ శాఖ అధికారులు దివ్య దేవరాజన్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచే గోల్కొండ బోనాల జాతర

టి మీడియా, జూలై 6,హైదరాబాద్: గోల్కొండ బోనాల జాతర ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. కోటలోని అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో ప్రారంభమయ్యే ఈ వేడుక సిటీలో దాదాపు నెల రోజుల పాటు జరగనుంది. కోటలోని అమ్మవారికి తొట్టెల, ఫలహార బండ్ల ఊరేగింపులు, రంగం, బలిగంప ఊరేగింపు వంటి వాటితో నగర వీధులు కోలాహలంగా మారనున్నాయి. ఈ నెల 14న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి, 21న లాల్ దర్వాజ శ్రీ సింహవాహిని అమ్మవారికి యాత్రికులు బోనాలు సమర్పిస్తారు. తిరిగి గోల్కొండ కోటలో బోనాల సమర్పణతో వేడుక ముగియనుంది. జాతర ప్రారంభ సూచికగా జగదాంబిక అమ్మవారి ఆలయ మార్గంలోని మెట్లకు స్థానికులు శుక్రవారం పూజలు చేశారు. సిటీలో అత్యంత వేడుకగా జరిగే బోనాల జాతర కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు చెప్పారు. సిటీలోని అమ్మవారి ఆలయాలను అందంగా ముస్తాబు చేసినట్లు వెల్లడించారు. సంబరాలు ప్రశాంతంగా జరిగేలా పలు సెన్సిటివ్ ఏరియాలలో బలగాలను మోహరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఏపీ, తెలంగాణ సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిల భేటీ

- చిత్ర మాలిక (టీ మీడియా,జులై 6,హైదరాబాద్ :

పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్

ఎమాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి

టీ మీడియా, జులై 6, వనపర్తి బ్యూరో : తెలంగాణలో పరోక్ష పాలనకు ఆంధ్ర నాయకులు కుట్ర.కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పినట్టుగా పార్టీ మారిన ఎం.ఎల్. ఎ లతో రాజీనామా చేయించాలని సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి డిమాండ్ . రాష్ట్ర బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 2014నుండి 2018వరకు అధికారంలో ఉన్నప్పుడు ఇరు రాష్ట్రాల విభజన చట్టాలలోని అంశాలు పరిష్కారానికి చొరవ చూపని చంద్రబాబు నేడు శిష్యుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే విభజన అంశాలు గుర్తుకు వచ్చి తెలంగాణ రావడం వెనుక కుట్ర వుందని పరోక్షంగా తెలంగాణ పాలించడానికి వేస్తున్న అడుగులు అని తెలంగాణ సమాజం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమస్యల కోసం వస్తున్న చంద్రబాబుకు పెద్ద యెత్తున తోరణాలు ఫ్లెక్సీలు కట్టి స్వాగతం పలకడంతో మరోసారి తెలంగాణను కబలించడానికి అని అన్నారు. తెలంగాణ వ్యతిరేక శక్తులు ఏకమై బి.ఆర్.ఎస్ అధినేత కె.సి.ఆర్ గుర్తులు చేరిపేయాలన్న కుట్ర జరుగుతుంది అని అన్నారు.

కాంగ్రెస్‌లోకి గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

-సీఎం సమక్షంలో చేరిక

భారత రాష్ట్ర సమితిలో మరో వికెట్ పడిపోయింది.

టి మీడియా, జూలై 6,గద్వాల: రాజకీయాలు హైదరాబాద్‌కి చేరాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటికి చేరుకున్నారు. సీఎం రేవంత్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గద్వాల స్థానం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇటీవలే ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. తాజాగా చేరికతో బీఆర్ఎస్ పార్టీని వీడిన వారి సంఖ్య 7కు చేరింది. అయితే మరికొందరు ఎమ్మెల్యేలు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన తెలుస్తోంది.మరోవైపు, గద్వాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడాన్ని మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయన కాంగ్రెస్‌లోకి రాకుండా చివరి వరకూ విశ్వప్రయత్నాలు చేశారు. అయితే సరితకు సీఎం రేవంత్‌రెడ్డి సర్ది చెప్పడంతో కృష్ణమోహన్‌రెడ్డి చేరికకు లైన్ క్లియర్ అయ్యింది. ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా వరుసగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ లాగేస్తోంది. ఇది ఆ పార్టీకి ప్లస్సా, మైనస్సా అనే చర్చ జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో 65 స్థానాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్.. ఇతర పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకుని బలం పెంచుకుంటోంది.

విరిగిన కొండచరియలు

-ఇద్దరు హైదరాబాదీలు మృతి

టి మీడియా, జూలై 6, ఉత్తరాఖండ్ : ఉత్తరాఖండ్ రాష్ట్రంలో భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీంతో పలు చోట్ల కొండచరియలు విరిగిపడిపోతున్నాయి. చమోలీ జిల్లాలో చోటు చేసుకున్న ఘటనలో తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యాత్రికులు మరణించినట్లు అక్కడి పోలీసులు తెలిపారు. కర్ణప్రయాగ, గౌచర్ మధ్యలోని బద్రీనాథ్ నేషనల్ హైవేపై శనివారం ప్రమాదం చోటు చేసుకుంది అని చెప్పారు. హైదరాబాద్‌కు చెందిన నిర్మల్ షాహీ, సత్య నారాయణ బద్రీనాథ్ ఆలయాన్ని దర్శించుకుని బైక్‌పై తిరిగి వస్తుండగా.. మార్గమధ్యంలో కొండచరియలు విరిగిపోయి వారిపై పడడటంతో.. వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు పేర్కొన్నారు. మఅతదేహాలను శిథిలాల నుంచి బయటకు తీసి పోస్ట్‌మార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు.భారీ వర్షాల వల్ల ఉత్తరాఖండ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన నదులన్నీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఈ వర్షాల ధాటికి కొండచరియలు విరిగిపడటంతో బద్రీనాథ్ నేషనల్ హైవే పలు చోట్ల ధ్వంసమైపోవడంతో రాకపోకలు స్తంభించింది. రుద్ర ప్రయాగ్- కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై కూడా రాకపోకలు నిలిచిపోయాయి. శని, ఆదివారాల్లోనూ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని భారత వాతావరణ శాఖ అధికారులు అంచనా వేసి చెప్పారు. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా రుద్ర ప్రయాగ్‌లో అన్ని స్కూళ్లకు శనివారం సెలవు ఇచ్చారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

అమర్‌నాథ్ యాత్ర తాత్కాలికంగా నిలిపివేత

టి మీడియా, జూలై 6,అమర్‌నాథ్ : వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు అధికారులు శనివారం ప్రకటించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నారు. రెండు మార్గాల్లోనూ యాత్రను నిలిపివేసినట్టు స్పష్టం చేశారు. బాల్తాల్, పహల్గాం మార్గాల్లో గత రాత్రి నుంచి వర్షాలు కురుస్తుండడంతో యాత్రికుల భద్రత నిమిత్తం ఈ చర్య తీసుకున్నట్లు వివరించారు. ఇవాళ (శనివారం) భారీ వర్షాలు పడే అవకాశం లేదని, అయితే అక్కడక్కడా జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేయడంతో అప్రమత్తతలో భాగంగా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అమర్‌నాథ్ ఆలయ గుహ, శేషనాగ్ శిఖరం వద్ద ఉష్ణోగ్రత గరిష్ఠంగా 15 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటుందని, ఇక రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు 5 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక రాగల 4 రోజులలో పెద్ద వర్షపాతం ఉండదని, అయితే ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని పేర్కొంది.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిక

టీ మీడియా, జులై 6, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మణిగిళ్ల గ్రామం నుండి బుచ్చి లింగం ఆయన అనుచర వర్గం 30 మంది తిరిగి సొంతగూటికి బీఆర్ఎస్ పార్టీ నుండి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో చేరడం జరిగింది.కాంగ్రెస్ పార్టీలో చేరుతూ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి చిన్నారెడ్డి మార్గదర్శనంలో నడవాలని నిర్ణయించుకుని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారు.చిన్నారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. భవిష్యత్తులో కూడా చాలా మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శివుడు, దినేష్,మల్లికార్జున్,కళ్యాణ్,శివరాజ్,ధనుంజయ్ గౌడ్, శివారెడ్డి, జనార్దన్,దినేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం

- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

టీ మీడియా, జూన్ 6, రామకృష్ణాపూర్: క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో మున్సిపాలిటీలోని వివిధ అభివృద్ధి పనుల గురించి శనివారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ లోని ప్రజల సమస్యల గురించి,అక్కడ చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి అధికారులతో చర్చించినట్లు తెలిపారు.ముఖ్యంగా రోడ్ల నిర్మాణం గురించి,స్మశాన వాటికలు నిర్మించడానికి మైనింగ్ లేని ఖాళీ భూముల కోసం సింగరేణి సంస్థకు లేఖ ఇవ్వడం జరిగిందని,తర్వాత సింగరేణి సంస్థ సహకరిస్తే నిధులు మంజూరు అవుతాయని చెప్పారు. అలాగే మిషన్ భగీరథ గురించి కూడా చర్చించి,గురుకుల పాఠశాలను పర్యవేక్షించి పాఠశాలలో ఏమైనా సమస్య ఉంటే పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పుర చైర్మన్,వైస్ చైర్మన్,మున్సిపల్ కమిషనర్ , కౌన్సిలర్స్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

టీ మీడియా,జులై 6,న్యూ ఢిల్లీ : జూన్ 18వ లోక్‌సభ కొలు వుదీరిన విషయం తెలిసిం దే. జూన్ 24వ తేదీన 18వ లోక్‌సభ మొదటి సెషన్ ప్రారంభం కాగా.. జూన్ 26న ఓం బిర్లా వరుసగా రెండోసారి లోక్ సభ స్పీకర్ గా ఎన్నికయ్యారు. ఇక తొలి సమావేశాలు ముగియడంతో ఇప్పుడు కేంద్రం బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ చేసింది. ఈనెల 22వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమా వేశాలు ప్రారంభం కానున్న ట్లు పార్లమెంటరీ వ్యవహా రాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు శనివారం ప్రకటించారు. ఆగస్టు 12 వరకూ ఈ సమావేశాలు జరగనున్నట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను జులై 23న లోక్‌సభలో ప్రవేశపెట్ట నున్నట్లు వెల్లడించారు.ఇదిలా ఉండగా.. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో మధ్యం తర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఎన్నిక ల అనంతరం పూర్తిస్థాయి లో బడ్జెట్ ప్రవేశపెట్టను న్నట్లు ప్రభుత్వం అప్పట్లో తెలిపింది. ఈ నేపథ్యంలోనే కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో 2024-25 సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో ప్రవేశ పెట్టనున్నారు.

కేంద్ర సహాయ మంత్రి నీ కలిసిన శ్రీధర్ రెడ్డి,కుటుంబ సభ్యులు

టీ మీడియా ,జులై 7 ,చిన్నంబావి: మండలం లక్ష్మిపల్లి గ్రామంలో మే 23వ తారీకు జరిగిన బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య చేసిన నిందితులు ఎవరు అనేది ఇప్పటి వరకు తేల్చకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని హత్యను చేదించడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈరోజు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసిన బొడ్డు శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు చిన్నంబావి మండల మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మా చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ గోవింద శ్రీధర్ రెడ్డి, ముఖ్య నాయకులు కొల్లాపూర్ తాలూకా బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లెని సుధాకర్ రావు ఆధ్వర్యంలో బండి సంజయ్ కుమార్ నీ కలిసి తమ కొడుకును చంపి దాదాపు 50 రోజులు కావస్తున్న ఇప్పటివరకు నిందితులు అరెస్టు చేయకపోవడం దారుణమని తమ బాధను మంత్రి కి విన్నవించుకోవడం జరిగింది వీరితోపాటు వనపర్తి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి బిఆర్ఎస్ మాజీ సర్పంచులు మధు, రామస్వామి, శివ, సింగిల్ విండో డైరెక్టర్ డేగ శేఖర్ యాదవ్ ఇంద్రసేనారెడ్డి, నియోజకవర్గ బిజెపి నాయకులు మేకల శ్రీనివాస్ యాదవ్,సందు రమేష్, జలాల శివుడు,బీమేష్, అన్వేష్ తదితరులు కలవడం జరిగింది మీరు అధైర్యపడవద్దని దోషులను పట్టుకునే వరకు బిజెపి పార్టీ మీకు అండగా ఉంటుందని వారికి భరోసానివ్వడం జరిగింది లీగల్ సేల్ అడ్వకేట్లను మీ గ్రామానికి పంపిస్తామని చెప్పడం జరిగింది.

నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

టీ మీడియా, జులై 6, గోదావరిఖని ప్రతినిధి: రామగుండం కమిషనరేట్ పరిధి గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరానగర్ లో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ పర్యవేక్షణలో రామగుండం గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో శనివారం నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా ఇందిరానగర్ కాలనీలో తనిఖీలు నిర్వహించి కాలనీవాసులతో ఏసిపి కాలనీ ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని గ్రామంలో కొత్త వ్యక్తులు నేరస్తులు షెల్టర్ తీసుకొని కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత గంజాయి, మద్యం, డ్రగ్సులకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కాలనీలో రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని భద్రతపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ క్రమంలో మత్తు పదార్థాలు కట్టడికి తొలిసారి నార్కోటిక్ డ్రగ్స్ మత్తు పదార్థాలను గుర్తించుటకు శిక్షణ పొందిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో వినియోగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్ గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ లింగమూర్తి గోదావరిఖని ఎస్ఐలు సమ్మయ్య, శ్రీనివాస్, సుధాకర్ గోదావరిఖని టూ టౌన్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కు ఘన సన్మానం



టీ మీడియా, జులై 6, వనపర్తి బ్యూరో : మాజీ సభ్యులు బండారు శ్రీనివాస్ గౌడ్ కి వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వచ్చిన సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువత అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ బ్రహ్మచారి, జిల్లా యువత ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ పాండు సాగర్, శ్రీరంగాపురం కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు కాంగ్రెస్ చిన్నగౌడ్, యువత నాయకులు పాటకోట రాజు తదితరులు ఘనంగా శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో గతంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గా మా తరువాత మార్కెట్ కమిటీ చైర్మన్గా సేవలందించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ కి ఈ పదవి సరి అయినదనీ, రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీలో, ప్రభుత్వంలో మరిన్ని పదవులు అలంకరించి ప్రజలకు సేవ చేయాలని కోరారు. వనపర్తి లో ఎవరికీ ఏ పదవి వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవ చేయాలని సీనియర్లకు, మంచివారికి మరిన్ని పదవులు కావాలని అందరిని వారి వారి కొన్ని ఆధారంగానే పదవులు ఇవ్వాలని, వనపర్తి పట్టణాన్ని , జిల్లాను రాష్ట్రంలోనే మంచి పేరు తెచ్చే విధంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మిత్రులందరూ శీనువాస్ గౌడ్ కి స్వీట్లు తినిపించి అందరికీ పంచారు.



జన్మదిన వేడుకలో పెబ్బేరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు

టీ మీడియా, జులై 6, వనపర్తి బ్యూరో : పెబ్బేరు సింగిల్ విండో చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌని కోదండరామ్ రెడ్డి జన్మదిన సందర్భంగా సింగిల్ విండో కార్యాలయం నందు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి కేక్ కట్ చేపించి,శాల్వాతో సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ దేవుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో బాగుండాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో తోమలపల్లి కృపాకర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,ఆశన్న నాయుడు, ముస్తక్,జనుపల్లి సాయి రెడ్డి, పాలెం జగదీశ్వర్ రెడ్డి, పాతపల్లి చంద్రశేఖర్, నాగరాజు గౌడ్, శివప్రసాద్ గౌడ్,రవికిరణ్,మిద్దె శ్రీకాంత్,నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

నీటి మాఫియా

-వ్యాపారులు.. అధికారులు.. రాజకీయనేతలు కుమ్మక్కు

టి మీడియా, జులై 6, న్యూఢిల్లీ : దేశ రాజధాని న్యూ ఢిల్లీలో నెలకొన్న తీవ్రమైన నీటిఎద్దడి గురించి కొద్దిరోజులుగా చదువుతూనే ఉన్నాం. ఢిల్లీలోనే కాదు. దేశ వ్యాప్తంగా అనేక నగరాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఢిల్లీకి 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్నో నగరంలోనూ ప్రజలు తాగునీటికి అంగలారుస్తూనే ఉన్నారు. ముంబాయి,జైపూర్, చెన్నై, బెంగళూరు ఇలా అన్ని ప్రధాన నగరాల్లోనూ సామాన్యులకు నీటి కష్టాలు తప్పడం లేదు. తెలుగు రాష్ట్రాల్లోనూ కొన్ని చోట్ల నీటి కొరత ఏర్పడింది. అన్ని ప్రధాన నగరాల్లోనూ తాగునీటి సరఫరాలో ప్రభుత్వ వ్యవస్థ విఫలమవుతుంటే, ప్రైవేటు వ్యాపారుల మాత్రం విచ్చల విడిగా నీటి వ్యాపారం సాగిస్తున్నారు. డబ్బులు చెల్లించగలిగే వారికి ఢిల్లీతో పాటు అన్ని ప్రధాన నగరాల్లోనూ ట్యాంకర్లతో నీటి సరఫరా నిరంతరాయంగా సాగుతోంది. వ్యాపారులు, అధికారులు, రాజకీయనేతలు కుమ్మక్కుతో దేశమంతా సాగుతున్న నీటి మాఫియాపై 'డౌన్ టు ఎర్త్ ' పరిశోధనాత్మక కథనాలను ప్రచురించింది. ప్రధాన నగరాల్లో

నెలకొన్న పరిస్థితులు కుప్పతంగా :

ఢిల్లీలో

న్యూఢిల్లీలో నివసించే సామాన్య ప్రజానీకం గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం తీవ్రమైన నీటి కొరతను చూసింది. ఫరీదాబాద్, త్రిలోక్‌పూర్ కాలనీ, సంగంవిహార్ తదితర ప్రాంతాల్లో నీటికొరతకు కారణాలను అన్వేషించే ప్రయత్నాలను డౌన్‌టుఎర్త్ బృందం చేసింది. ఈ అన్ని ప్రాంతాల్లోనూ ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా నిరంతరాయంగా కొనసాగినట్లు తేలింది. ఒక్కో కుటుంబం ట్యాంకర్ నీటికోసం 3వేల రూపాయల నుండి 5వేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సివచ్చింది. ప్రభుత్వ యంత్రాంగం నీటి సరఫరా చేయలేక చేతులెత్తేస్తే ప్రైవేటు వ్యాపారులకు ఎక్కడి నుండి వచ్చాయన్నది చర్చనీయాంశం. దీనికోసం వీరు నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా బోర్లు వేసేశారు. దిగ్భ్రాంతికరమైన విషయం ఏమిటంటే కొన్ని చోట్ల ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాల్లో కూడా బోర్లు వేసి భూగర్భజలాలను ప్రైవేటు వ్యాపారులు తోడుకున్నారు. ఈ విషయం అధికారులకు తెలియదా అంటే, తెలుసు. కానీ, చూసీ చూడనట్లు ఊరుకుంటున్నారు. కారణం ఏమిటో ఊహించుకోవచ్చు. నీళ్ల వ్యాపారం చేసే వారిలో ఛోటా, మోటా రాజకీయ నేతల నుండి బడా నేతల అనుచరుల వరకు ఉన్నట్లు సమాచారం.

లక్నోలో పేదలకే

బిజెపి పాలిత ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలో నీటి కొరతలోనూ సామాజిక అంతరాలు కనిపించాయి. ధనికులు, రాజకీయనేతలు, పలుకుబడి కలిగిన వ్యక్తులు నివసించే ప్రాంతాల్లో సమృద్ధిగా నీరు లభించగా, పేదలు నివసించే మురికి వాడల్లో దీనికి భిన్నమైన పరిస్థితి నెలకొంది. ఈ ప్రాంతాల్లో రోజుల తరబడి కరెంటు సరఫరా నిలిపివేసి మరీ నీటి కొరతను సృష్టిస్తున్నారు. మురికివాడల్లోని ప్రజానీకం ట్యాంకర్‌కు వెయ్యి నుండి రెండు వేలుఖర్చు చేయాల్సివచ్చింది. నీటి కోసం ఈ ప్రాంతాల్లో తీవ్ర కొరత ఏర్పడినా మీడియాలో వార్తలు రాకుండా అధికారయంత్రాంగం జాగ్రత్త పడుతుంది. 'లక్నోలో నీటి కొరత లేదు. ట్యాంకర్లతో సరఫరా చేయాల్సిన పరిస్థితి లేదు' అని అధికారులు మీడియాకు చెబుతారు. అయితే, వాస్తవం ఏమిటంటే లక్నో శివారులోని 'అషియానా' ప్రాంతంలోనే 50కిపైగా ట్యాంకర్లు నీటి సరఫరా వ్యాపారంలో ఉన్నాయి. ఈ ప్రాంతానికి చెందిన హరిప్రసాద్ అనే వ్యక్తి తనకు 12 ట్యాంకర్లు ఉన్నాయని, 15 ఏళ్లకు పైగానీటి వ్యాపారంలో ఉన్నానని చెప్పారు. ఈ వ్యాపారానికి ఎటువంటి లైసెన్స్‌లు అవసరం లేదని కూడా ఆయన చెప్పడం గమనార్హం.

బెంగళూరులో..

ఈ ఏడాది మార్చి నుండి ఏప్రిల్ వరకు దాదాపు 45 రోజుల పాటు దాదాపు బెంగళూరు నగరమంతా నీటి కొరత నెలకొంది. ఇక్కడ కూడా ప్రభుత్వ యంత్రాంగం విఫలమైతే ప్రైవేటు వ్యాపారులు ట్యాంకర్ల ద్వారా నీటిని నిరంతరాయంగా సరఫరా చేశారు. అయితే, 12వేల లీటర్ల ట్యాంకు కోసం సగటు కుటుంబం మూడు వేల నుండి 5 వేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సివచ్చింది.. బెంగళూరు నగరంలో గత వేసవిలో దాదాపుగా 3,500 ట్యాంకర్లు నీటి సరఫరా పనిలో ఉన్నట్లు సమాచారం. అధికారులతో పాటు, కొందరు కార్పొరేటర్లు కూడా బినామీ పేర్లతో ట్యాంకర్లను నడుపుతున్నట్లు సమాచారం. ఒక్కో ట్యాంకరు కొనుగోలు కోసం 50 నుండి 55 లక్షల రూపాయలు ఖర్చు చేస్తారని, నీటి సరఫరాకు అనుకూలంగా చేయడానికి, అనుమతుల కోసం మరికొంత ఖర్చు అవుతుందని సమాచారం.

లోకల్ బాడీ ఎన్నికలపై తెలంగాణ బీజేపీ ఫోకస్

-పక్కా ప్రణాళికతో ముందుకు

టీ మీడియా,జులై 6, హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో ఎనిమిది ఎంపీ స్థానాల గెలుపు జోష్ ను భారతీయ జనతా పార్టీ కంటిన్యూ చేయాలని చూస్తోంది. ఢిల్లీలో గద్దెనెక్కిన కాషాయ పార్టీకి గల్లీలో గెలుపు కోసం పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని చూస్తోంది. అందుకు బీజేపీ కార్యవర్గ సమావేశం వేదికగా కార్యాచరణ సిద్దం చేయబోతోంది.తెలంగాణ బీజేపీ లోకల్ బాడీ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. స్థానిక సంస్థల ఎన్నికలకు క్యాడర్ ను సమాయత్తం చేయడమే ప్రధాన ఎజెండాగా పెట్టుకుని కాషాయ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించబోతుంది. ఈ నెల12న హైదరాబాద్ శివారులోని శంషాబాద్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు ముందుగా పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. కోర్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో బీజేపీ నేతలు ప్రకటించనున్నారు. ఈ సమావేశాలకు బీజేపీ జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరయ్యే అవకాశాలున్నాయి.గ్రౌండ్ లెవల్‌లో పార్టీ బలంగా ఉంటేనే తెలంగాణలో అధికారం సాధించడం ఈజీ అవుతుందని గుర్తించిన కాషాయ పార్టీ అగ్రనేతలు.. ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. 8 లోక్‌సభ స్థానాల్లో

విజయం సాధించిన తెలంగాణ బీజేపీ.. కేవలం ఢిల్లీలో గెలిచే పార్టీ అనే ముద్రను తొలగించుకుని గల్లీలో కూడా సత్తా చూడాలని కమలనాథులు భావిస్తున్నారు. రాబోయే ఆరు మాసాల వ్యవధిలోనే పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశముంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 14 శాతానికి పైగా ఓట్లు.. 8 అసెంబ్లీ స్థానాలను సాధించిన బీజేపీ.. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 35 శాతానికి పైగా ఓట్లతో 8 పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల శాతాన్ని పెంచుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. లోక్ సభ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతాన్ని తిరిగి లోకల్ బాడీలో సాధించడం బీజేపీ ముందున్న పెద్ద సవాల్. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో మాదిరిగా కొట్లాడతామని చెబుతున్నారు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్.రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో 8 స్థానాల్లో గెలిపించిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతున్నారు. తెలంగాణ నుంచి ఇద్దరికి కేంద్ర మంత్రివర్గంలో అవకాశం ఇచ్చినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు చెబుతూ మరో తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఎలాంటి పోరాటాలు చేయాలనే దానిపై రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో చర్చించనున్నారు. మొత్తానికి లోకల్ బాడీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర కొత్త సారథి పేరును ప్రకటిస్తారా? మరికొన్నాళ్లు వాయిదా వేస్తారా? కిషన్ రెడ్డి సారథ్యంలోనే లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్తారా? అన్నది మాత్రం సస్పెన్స్ గానే మిగిలింది.

ఘనంగా జగ్జీవన్ రామ్ వర్ధంతి

టీ మీడియా, జులై 6, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో బాబు జగ్జీవన్ రామ్ భారత మాజీ ఉప ప్రధానమంత్రి సమత వాది భారత అమూల్య రత్నం బాబు జగ్జీవన్ రాం 38వ వర్ధంతి నీ టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ

సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమరయోధుడు భారత దేశ ఉప ప్రధానమంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిమ్నకులాల వర్గాల అభ్యుదయానికి కృషి చేసిన భారత అమూల్య రత్నం భారత తొలి దళిత సామాజిక న్యాయం కోసం కృషి చేసిన యోధుడు విశేష సేవలందించిన సమతావాది కులరహిత మత రహిత సమాజం కోసం పాటుపడిన బడుగు బలహీనవర్గాల నేత నవభారత క్రాంతి దర్శి సేవాతత్పరుడు గాంధేయ వాది అజాతశత్రువు బాబు జగ్జీవన్ రామ్ విద్యార్థులు బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ఎదగాలని సమాజసేవకులు గా మారాలని అని అంబేద్కర్ స్ఫూర్తితో అందరు చదవాలని కోరారు.భారతదేశ బాబూజీ గా చరిత్ర కు ప్రసిద్ధమైన బాబు జగ్జీవన్ రామ్ మదన్ మోహన్ మాలవ్య శిష్యుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి నాయకుల మన్ననలు పొంది భారతరత్న బడుగుల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ తో కలిసి పని చేసిన యోధుడు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ తో కలిసి పనిచేసి బెనారస్ విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువులు చదివి నిమ్నకులాల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగించి 27 సంవత్సరాల పిన్న వయసులోనే బీహార్ రాష్ట్రం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసి బీహార్ రాష్ట్రంలోని ససారం నియోజకవర్గం నుండితొమ్మిది సార్లు భారత పార్లమెంటు ఎన్నికై ప్రపంచ ప్రసిద్ధి గాంచిన గొప్ప వ్యక్తిగా గొప్ప వ్యక్తి గా వెలుగొందిన మహోన్నతుడు అన్నారు .ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజుగిరి రాజా చారి,కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, జిల్లా ఎస్ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు,తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, మైనార్టీ సంఘం జిల్లా నాయకుడు బాలేమియా, పెద్దమందడి మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి,దళిత సంఘాల నాయకుడు గంధం శరవంద,విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

మహిళలకు పారిశ్రామిక రంగాల ఏర్పాటు అవగాహన కల్పించాలి

ఎజిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

టీ మీడియా, జులై 6, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లాలో పారిశ్రామిక రంగాలను నెలకొల్పడమే కాకుండా మహిళా సాధికారత కోసం మహిళా శక్తి పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునే విధంగా మహిళలను ప్రోత్సహించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం

మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మహిళా శక్తి పథకం అమలు విధి విధానాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ సేర్ప్ ద్వారా రాష్ట్రంలోని మహిళా సంఘాలకు సబ్సిడీ పై రుణాలు ఇచ్చి మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు మహిళా శక్తి పథకం అమలు చేస్తుందన్నారు. వనపర్తి జిల్లాలో మహిళా సంఘాల సభ్యులను పారిశ్రామిక వెత్తకుంగా మార్చేందుకు దాదాపు రూ.327 కోట్లు కేటాయించిందని తెలిపారు. యూనిఫాం స్టిచింగ్, ఎంటర్ప్రైజ్ ఫైనాన్సింగ్, మైక్రో ఫుడ్ ఎంటర్ప్రైజేస్, కస్టమ్ హైరింగ్ సెంటర్, పాడి పరిశ్రమ, పౌల్ట్రీ, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్లెట్స్, డైరీ పార్లర్, ఈవెంట్ మేనేజ్ మెంట్, క్యాంటీన్ సర్వీసెస్, మీసేవా సెంటర్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్, డ్వాక్రా మహిళా బజార్, సోలార్ పవర్ ప్లాంట్స్ తదితర 15 రకాల పరిశ్రమల ఏర్పాటుకు మహిళా సంఘాల సభ్యులకు అవకాశం కల్పించిందన్నారు.గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులకు ఈ పారిశ్రామిక రంగాల ఏర్పాటు పై అవగాహన కల్పించి అవసరమైతే శిక్షణ ఇచ్చి యూనిట్లు నెలకొల్పే విధంగా లైన్ డిపార్ట్ మెంట్ అధికారులు కృషి చేయాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అవసరమైన పనిముట్లు, ఆధునిక యంత్రాల యూనిట్లు నెలకొల్పి అవసరమైన రైతులకు అద్దెకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మత్స్యకార శాఖ, పశు సంవర్ధక శాఖల అధికారులు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. లబ్ధిదారులను గుర్తించి జిల్లాకు ఇచ్చిన అన్ని యూనిట్లను గ్రౌండింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండవ జత ఏకరూప దుస్తుల తయారీ వేగవంతం చేయాలని ఆగష్టు 10 లోగా పూర్తి చేసి విద్యార్థులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామీణాభివృద్ధి శాఖ పి.డి. ని ఆదేశించారు. పి డి. డి ఆర్ డి ఏ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కే వెంకటేశ్వర్ రెడ్డి, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు,పురుగుల దుకాణంలో ఆకస్మిక తనిఖీలు

టీ మీడియా, జులై 6, మహానంది: మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని గఫారియా పెస్టిసైడ్స్ ఎరువులు, పురుగు మందుల దుకాణాన్ని వ్యవసాయ శాఖ ప్రత్యేక తనిఖీ బృందం సభ్యులు డిడిఏ సుబ్రహ్మణ్యం, విజిలెన్స్ సిఐ సునీల్ కుమార్

శనివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం స్టాకు రిజిస్టర్లు, బిల్ బుక్కులు, గ్రౌండ్ బ్యాలెన్స్ ను పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ అనుమతి ఉన్న ఎరువులు,పురుగు మందులను మాత్రమే విక్రయించాలని ఆదేశించారు.ధరల పట్టికలో ఎరువులు, పురుగుమందుల వివరాలను ఎప్పటికప్పుడు చూపించాలన్నారు. సరైన ధ్రువపత్రాలు లేనందున రూ.34,619 రూపాయల విలువచేసే,బయో ఉత్పత్తుల అమ్మకాలను నిలుపుదల చేయడం జరిగిందన్నారు.స్టాకు రిజిస్టర్లు సక్రమంగా లేనందున రూ.3,24,199 రూపాయల విలువచేసే రసాయన పురుగుమందుల అమ్మకాలను, నిలుపు వేయడం జరిగిందని తెలిపారు.ఈ తనిఖీల్లో టెక్నికల్ ఏవో కళ్యాణ్ కుమార్, ఆయుబ్ భాషా, మహానంది ఏవో నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలి

టీ మీడియా, జులై 6, గోదావరిఖని ప్రతినిధి: సింగరేణి సంస్థలు నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు బ్లాక్లి వేలంకు బిజెపి కాంగ్రెస్ పార్టీలో కుట్రలు పన్నుతున్నారని సింగరేణి సంస్థ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి తో సింగరేణి అస్తిత్వం కనుమరుగ అయ్యే పరిస్థితి నెలకొందని, సింగరేణి సంస్థలు చెందిన బాబు బ్లాక్ లను సింగరేణి అప్పగించాలని బొగ్గు బ్లాకు ఆపాలని రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. శనివారం రామగుండం ఆర్జీ వన్ జీఎం కార్యాలయం ఎదుట సింగరేణి సంస్థ వేలంకు నిరసనగా టీబీజీకేఎస్, బిఆర్ఎస్ పార్టీ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలు చెందిన బొగ్గు బ్లాకులను సర్వేలతో ప్రాసెసింగ్ చేసి బొగ్గు వెలికి తీసే సంప్రదాయం ఉందన్నారు. 2011 సంవత్సరంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఎం ఎం డి ఆర్ట్ తీసుకువచ్చారని 2017లో బిజెపి ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. బిజెపి హయంలో ఎం ఎం టి ఆర్ యాక్ట్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టిన సమయంలో నాడు బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీలు పూర్తిగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో బీజేపీ ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు బ్లాకులను వేలం వేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తే వేలం జరగకుండా అడ్డుకున్నామని బొగ్గు బ్లాక్ ల వేయడానికి నిరసనగా పోరాటం చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి బాబుల వేలం జరిపి సింగరేణి సంస్థను ప్రైవేటు పరం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని, బొగ్గు బ్లాకుల వేలం నిలిపే వేసే దాకా పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జిఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ నాయకులు నూనె కొమురయ్య, మాదాసు రామమూర్తి ,శంకర్, రవి, వెంకటేష్, గుండు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే

టీ మీడియా, జులై 6, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలోని 11వ వార్డులో మరణించిన దేశెట్టి బాలస్వామి కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి .వనపర్తి పట్టణంలో 11వ వార్డుకు చెందిన దేశెట్టి బాలస్వామి నిన్నటి రోజున మరణించడం జరిగింది. స్థానిక కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ , కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్, సత్యమ్మ, శరవంద, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, అందరు కలిసి మరణించిన దేశెట్టి బాలస్వామి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

కుప్పకూలిన ఆరు అంతస్తుల భవనం..

-శిథిలాల కింద చిక్కుకున్న ఐదుగురు..!

టీ మీడియా, జులై 6, సూరత్: గుజరాత్‌లోని సూరత్‌లో ఆరు అంతస్తుల భవనం కుప్పకూలడంతో పెను ప్రమాదం సంభవించింది. భవనం కుప్పకూలడంతో దాదాపు 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. మరో 5 మంది భవనం శిథిలాల కింద చిక్కుకుపోయి ఉంటారని భావిస్తున్నారు. రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించే చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు.సూరత్‌లోని సచిన్ జిఐడిసి ప్రాంతంలో భారీ వర్షాల సమయంలో ఆరు అంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ భవనం చాలా శిథిలావస్థకు చేరుకుంది. అయినప్పటికీ ఇక్కడ 10-15 మంది నివసిస్తున్నారు. భవనం కుప్పకూలడంతో స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని భవనంలో చిక్కుకున్న వారిని రక్షించే ప్రయత్నం చేశారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న అధికార యంత్రాంగం రంగంలోకి దిగింది. అగ్నిమాపక సిబ్బందిని అక్కడికి తరలించిన అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, ఇంకా కొంత మంది అందులో నివసిస్తున్నట్లు సమాచారం. సంఘటన తర్వాత, ఆ ప్రాంతంలో పోలీసు బలగాలను మోహరించారు.సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలంలో భవన శిథిలాలను తొలగిస్తున్నారు. భవనం కూలిపోవడంతో భవనంలో నివసిస్తున్న వారంతా బయటకు పరుగులు తీశారని చెబుతున్నారు.భవనం కుప్పకూలడంతో ఆ ప్రాంతమంతా గందరగోళ వాతావరణం నెలకొంది. భవనం కూలడంతో సమీపంలోని పలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. దీంతో ఆ ప్రాంతంలో నివసించే ప్రజల్లో భయానక వాతావరణం నెలకొంది. శిథిలాల కింద ఇంకా అన్వేషణ కొనసాగుతోంది. ప్రజలు చిక్కుకుపోయి ఉంటారనే భయంతో యంత్రాలతో చెత్తాచెదారాన్ని చాలా జాగ్రత్తగా తొలగిస్తున్నారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పిడుగుల వర్షం.. 9 మంది దుర్మరణం

టీ మీడియా,జులై 6, బీహార్: లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల పిడుగులు పడ్డాయి. ఈ పిడుగుల కారణంగా గడిచిన 24 గంటల్లో 9 మంది దుర్మరణం పాలయ్యారు. రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. వాటిలో జహనాబాద్, మాదేపుర, ఈస్ట్‌చంపారన్, రోహ్‌తాస్, సరాన్, సుపౌల్ జిల్లాలు ఉన్నాయి. జహనాబాద్ జిల్లాలో ముగ్గురు, మాదేపుర జిల్లాలో ఇద్దరు, ఈస్ట్ చంపారన్, రోహ్‌తాస్, సరాన్, సుపౌల్ జిల్లాల నుంచి ఒక్కొక్కరు చొప్పున పిడుగుపాట్లకు బలయ్యారు. ఘటనపై బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించనున్నట్లు ప్రకటించారు. ప్రజలు విపత్తు నిర్వహణ విభాగం అధికారుల సూచనలు పాటించాలని సీఎం సూచించారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

ఇంజినీర్లను విచారించనున్న పీసీ ఘోష్ కమిషన్

టీ మీడియా,జులై 6, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు పంప్ హౌస్ ఇంజినీర్లను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించనుంది. లక్ష్మీ, సరస్వతి, పార్వతి పంప్‌హౌస్‌లకు చెందిన సీఈ నుంచి ఏఈఈల హోదాల్లో పనిచేసే ఇంజినీర్లు సోమవారం కమిషన్ ఎదుట హాజరుకానున్నారు. కాళేశ్వరానికి సంబంధించిన దస్త్రాలు ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వానికి కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. రెండు వారాల్లోగా అన్ని దస్త్రాలు అప్పగించాలని స్పష్టం చేసింది. విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నుంచి తుది నివేదికలు కోరింది. పుణెలోని సీడబ్ల్యూపీఆర్‌కు తమ ప్రతినిధిని పంపించి కమిషన్ అధ్యయనం చేయించింది. నిపుణుల కమిటీ నుంచి కూడా పీసీ ఘోష్ కమిషన్ నివేదిక కోరింది. అఫిడవిట్ల పరిశీలన తర్వాత నోటీసులు జారీ చేయనుంది.

ఎస్ఐ,అశోక్ రెడ్డి ని సన్మానించిన విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు.

టీ మీడియా,జులై 6,ఓదెల: పెద్దపల్లి జిల్లా ఓదెల గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పొత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి,సన్మానించరు,ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఓదెల గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నూతి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు నాగల మల్యాల రమేష్ చారి, ప్రధాన కార్యదర్శి తాడికొండ వెంకటేశ్వర్లు, కోశాధికారి నాగుల మల్యాల లక్ష్మణాచారి,నాగవె ల్లి శ్రీమన్నారాయణ, సలహాదారులు బ్రాహ్మండ్లపల్లి భీమయ్య, సభ్యులు నాగవె ల్లి శ్రీనివాస్, నూతి ప్రతాప్,రాజేందర్, తదితరులు ఉన్నారు.

రాజన్న బిడ్డల మధ్య వారసత్వ పోరు

- పోటాపోటీగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

టి మీడియా, జూలై 6, అమరావతి :ఏపీలో ఎన్నికలు ముగిసినా..రాజన్న బిడ్డల మధ్య పోరుమాత్రం ఆగడం లేదు. వైఎస్ఆర్ వారసత్వంపై.. ప్రస్తుతం అన్నా చెల్లెల్ల మధ్య రాజకీయ రచ్చ మొదలైంది. ఈ నెల 8న వైఎస్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నాయి ఇరు పార్టీలు. ఇప్పటి వరకు అటు షర్మిల.. ఇటు జగన్.. ఎవరికి వారు ఇడుపుల పాయ వెళ్లి..వైఎస్‌కు నివాళి అర్పించేవారు. కానీ ఇప్పుడు తొలిసారి వైఎస్ జయంతిని తనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు..షర్మిల. మరోవైపు ఓటమి నైరాశ్యంలో ఉన్న వైసీపీ సైతం..ఈ విషయంలో తగ్గేదేలేదంటోంది.జులై 8.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి. సంక్షోభంలో ఉన్న కాంగ్రెస్‌ను వరుసగా రెండు సార్లు అధికారంలోకి తీసుకువచ్చిన వైఎస్ఆర్..తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్‌మెంట్, 108 వంటి సేవల పేరు చెబితే ముందుగా గుర్తుకువచ్చేది వైఎస్ఆరే. దురదుష్టవశాత్తూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వరుసగా రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొన్ని నెలలకే.. 2009 సెప్టెంబరు 2 హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్ మరణించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన జగన్..కాంగ్రెస్‌తో విభేదించి ఆ పార్టీ నుండి బయటకు వచ్చారు. అనంతరం తండ్రి పేరు కలిసొచ్చేలా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు. 2014 ఎన్నికల్లో కొద్దిలో అధికారాన్ని అందుకోలేకపోయిన జగన్..2019 ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు. ఏపీ చరిత్రలో ఏ పార్టీకి సాధ్యం కాని రీతిలో 151 స్థానాల్లో గెలిచి అధికారాన్ని చేపట్టారు. జగన్ బలపడిన సమయంలోనే ఏపీలో కాంగ్రెస్ పార్టీ మెల్లగా అంతరించిపోయింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని విభజించిన తీరు నచ్చని ప్రజలు.. మెల్లగా వైఎస్సార్సీపీ వైపు మొగ్గారు. ఇప్పటికీ జగన్ పార్టీకి ఉన్న ఓటు బ్యాంక్ కాంగ్రెస్ పార్టీదే.151 మంది ఎమ్మెల్యేలు, 22 మంది ఎంపీలతో మొన్నటి వరకూ బలంగా కనిపించిన జగన్ పార్టీ..ఇప్పుడు బలహీనపడింది. 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ.. ఐదేళ్లు తిరిగే సరికి రాష్ట్ర చరిత్రలో ఏ పార్టీ కూడా ఓడిపోని రీతిలో 11 సీట్లకే పరిమితమయింది. ఇదే అదనుగా కాంగ్రెస్ పార్టీ ఏపీలో బలపడే ప్రయత్నం చేస్తోంది. ఒకప్పుడు జగనన్న వదిలిన బాణాన్ని అంటూ ఏపీలో వైఎస్సార్సీపీ తరఫున ప్రచారం నిర్వహించిన షర్మిల.. ఇప్పుడు పీసీసీ చీఫ్ హోదాలో హస్తం పార్టీని బలోపేతం చేయడానికి వ్యూహాలు రచిస్తున్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఏపీలో కాంగ్రెస్ కనుమరుగైంది. ఈ క్రమంలో రాష్ట్ర పార్టీపగ్గాలను వైఎస్ షర్మిల చేపట్టారు. దీంతో పార్టీ శ్రేణుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. కానీ ఈ ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి దారుణ ఓటమే ఎదరయింది. గతంతో పోలిస్తే ఓటింగ్ శాతం పెరిగినా..సీట్లు మాత్రం రాలేదు. అయినా వెనకడుగు వేయని షర్మిల.. 2029 ఎన్నికలకు పార్టీని ఇప్పటి నుండే బలోపేతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అందుకు వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని భావిస్తున్నారు. ఇప్పటి దాకా వైఎస్ వారసత్వాన్ని, ఆయన ద్వారా వచ్చిన ఓటు బ్యాంకును కాపాడుకున్న జగన్‌కు..ఇకపై గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తున్నారు షర్మిల. వైఎస్ జగన్, షర్మిల ఇద్దరూ వైఎస్ రాజశేఖర రెడ్డి వారసులే. కష్టాల్లో ఉన్న అన్నకు అండగా నిలబడటం కోసం రాజకీయాల్లోకి వచ్చిన షర్మిల.. వైఎస్సార్సీపీ విజయం కోసం రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారు. అయితే అన్నతో దూరం పెరగడంతో కాంగ్రెస్ గూటికి చేరిన షర్మిల.. వైఎస్ తనయగా ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం తెచ్చే బాధ్యతను తలకెత్తుకున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైఎస్సార్సీపీ నుంచి వైఎస్ అభిమానులను గతంలో కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకుగా ఉన్న వర్గాలను తిరిగి హస్తం వైపు తీసుకువచ్చే ప్రయత్నాలు చేపట్టారు. ఈ క్రమంలో తొలి అడుగుగా..తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను షర్మిల ఉపయోగించుకోబోతున్నారు. జులై 8న విజయవాడలో వైఎస్ రాజశేఖర రెడ్డి 75వ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకు హాజరు కావాలని కాంగ్రెస్ అగ్రనేతలతో పాటు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వంటి కీలక నేత